

సముద్రం

బస్సు సముద్ర తీరానికి దగ్గరవుతున్నకొద్దీ చల్లని సముద్రపు గాలి ఆహ్లాదంగా స్పర్శిస్తోంది. బస్సు లోపల చాలా కోలాహలంగా వుంది. అంతా స్త్రీలే కావడంవల్ల సన్నని గొంతులు ఆ సముద్రపు గాలి శబ్దంతో పాటు కలిసిపోయి, ఓ విధమైన సంగీతంలా వినబడుతోంది. ఆ బస్సుకి ఒక వేపు 'వుమన్స్ కాలేజ్, హైదరాబాద్' అని రాసున్న పొడుగాటి గుడ్డ వేళ్లాడుతోంది.

రాణి, మిగతావాళ్ల గొడవేమీ పట్టించుకోకుండా కిటికీలోంచి రోడ్డు కిరువైపులా అడవిలా పెరిగిపోయిన సరుకు తోటల్నీ, మామిడి తోటల్నీ చూస్తూ కూర్చుంది. ఆమె మనసంతా గత స్మృతుల్తో సముద్ర కెరటాల్లా విరిగిపడుతోంది. నిర్మానుష్యంగా వున్న రోడ్డుమీద — సముద్రపు ఘోష వింటూ, సరుకు తోటలు కమ్మే చీకటిలో — అప్పుడూ ఇలాగే సముద్ర తీరానికి వచ్చింది తను!

అప్పుడూ ఇలాంటిదే బస్సు — కానీ అది గర్ల్స్ హైస్కూల్ బస్! అప్పుడు ఫోర్త్ ఫారం క్లాస్ పిల్లలు ఎక్స్‌కర్షన్‌కి ఇక్కడికే వచ్చారు.

ఆరోజూ ఇలాగే తను కిటికీ దగ్గర కూర్చుంది. తన్మయత్వంతో అందమైన ప్రకృతిని చూస్తుండిపోయింది.

బస్ వేగంగా మలుపు తిరగడంతో అంత వరకూ బస్ మధ్యలో నుంచుని, ఎవరినో అనుకరిస్తూ అందరినీ నవ్విస్తున్న లెక్చరర్ శ్రీదేవి తూలి రాణిమీద పడింది. రాణి తుళ్ళిపడటంతో అందరూ ఘొల్లున నవ్వేశారు.

"లేకపోతే ఏమిటి! అందరం సరదాగా కబుర్లు చెప్పుకుంటూంటే, తను అమ్మమ్మలా మూల కూర్చుని మౌనవ్రతం పాటిస్తోంది!" అంది జానకి.

"ఈ సుందర దృశ్యాలు చూస్తూంటే తనువు, మనసు పులకరిస్తున్నాయేమో!" అంది శారద నవ్వుతూ.

"అందుకే పెళ్ళి చేసుకోవే అని చెప్తే వినదు!" తిరిగి జానకే అంది నవ్వేస్తూ.

రాణి చిఱునవ్వు నవ్వి వూరుకుండిపోయింది.

* * *

సముద్రం స్పష్టంగా కనబడుతోందిప్పుడు.

సముద్రం వంక చూస్తుంటే గుండెలు వేగంగా కొట్టుకోసాగినయ్ రాణికి. మనసు అవ్యక్తమైన ఆనందంతో నిండిపోయింది.

అప్పటికీ, ఇప్పటికి మధ్య పదిహేను

సంవత్సరాలు!

అయినా ఏమీ మార్పు కనిపించలేదు. అవే తోటలు, అదే సముద్రం!

బస్ ఒక కిళ్ళీకొట్టు దగ్గర ఆగిపోయింది.

అందరూ కిందకి దిగసాగారు. తనూ దిగి నించుంది రాణి. ఆ పిక్‌నిక్ బాధ్యత తీసుకున్న సుశీల బస్‌లో తినుబండారాల ప్యాకెట్సన్ని వేరువేరుగా చేసి, స్వీటు, కారం వున్న పాకెట్స్ అందరికీ పంచింది.

"డియర్ వుమన్" అరిచింది బస్ ఫుట్ బోర్డ్ మీద నిలబడి.

"ఏమిటి డియర్ మన్" నవ్వుతూ అరచింది శ్రీదేవి.

"మీకు మాట్లాడుకోటానికి చాలా టైముంది. నేను చెప్పే మాటలు రెండు వినండి" అందామె ఏదో చెప్పడానికి సిద్ధమవుతూ.

"క్లాసులో పిల్లలకి కొట్టే బోరు చాలక మాక్కూడా ఇస్తున్నావా లెక్చెరర్లు" ఎవరో అన్నారు. అంతా గట్టిగా నవ్వేశారు.

"మీరు ఓ అరగంటసేపు ఇక్కడే వుండేటట్లయితే 'టీ' వేడిచేసి ఇవ్వడం జరుగుతుంది. తర్వాత మీ ఇష్టం సాయంత్రం వరకూ సముద్రంలో జలక్రీడలు జరుపవచ్చు! సరుగులతోట విహారాలు చెయ్యవచ్చు!..." అంతా చప్పట్లు కొట్టారు.

"నువ్వు పాలిటిక్స్‌లోకెళ్తే బాగా రాణించేదానివి" అంది జానకి.

మళ్ళీ నవ్వులు అలుముకున్నాయ్!

రాణి ఇదేమీ గమనించలేదు. ఆమె దృష్టంతా సముద్రం వేపే వున్నది.

అప్పుడూ ఇలాగే బస్ దిగారు.

తమ క్లాస్ టీచర్ హేమలత యిలాగే అందరినీ వరుసాగ్గా నించోబెట్టి యెవ్వరూ దూరంగా పోకూడదని—అంతా దగ్గర దగ్గర "గ్రూపులు"గా తిరగాలని ఆదేశాలిచ్చింది.

తనూ, సరస్వతి, శాంత, అలక కలిసి బయల్దేరారు. కాసేపు ఇసుకలో కూర్చుని కబుర్లు చెప్పకుంటూ కాలం గడిపారు. తర్వాత ఎవరు ఎక్కువ అందమైన సముద్రపు గవ్వలు, శంఖువులు ఏరుకొస్తారోనని పందెం వేసుకున్నారు.

అందరూ గవ్వలు, శంఖువులు ఏరడానికి బయల్దేరారు.

ఒక్కసారిగా కోలాహలం బయల్దేరేసరికి రాణి ఆలోచనల్లోంచి బయట పడింది.

సరుకు పేడు మంటలో 'టీ' మరిగిపోతోంది. అందరూ తల్లోగ్లాసూ అందుకుని 'టీ' తాగసాగారు.

రాణి-తనూ నెమ్మదిగా 'టీ' చప్పరించసాగింది.

పది నిముషాల్లో ఆ కార్యక్రమం ముగిసిపోయింది.

అంతా ఒక్కుమ్మడిగా సముద్రంవేపు నడవసాగారు ఎవరి లోకంలో వాళ్లు ఉత్సాహంగా మాట్లాడుకుంటూ, పరుగెడుతూ— ఆ ప్రాంతమంతా రంగు రంగుల శీతాకోకచిలుకలు తిరుగుతున్నట్లుంది.

నెమ్మదిగా నడుస్తోంది రాణి.

అప్పుడూ ఇలాగే—తను గవ్వలు, శంఖాలు ఏరుకుంటూ ఎంతదూరం వెళ్లిపోయిందో తనకే తెలియదు!

సముద్ర తీరం వెంబడ రెండు మూడు మైళ్లు వెళ్లిగాని వెనక్కి తిరిగి చూడలేదు.

దీపావళి కథల పోటీలో
రూ. 600లు
బహుమతి పొందిన కథ

తను తెచ్చుకున్న సంచీ రకరకాల గవ్వలు, శంఖాలతో నిండిపోయింది.

దగ్గరలో ఇసకలో నిలబడ్డ రెండు పడవల్ని చూసి స్పృహలోకొచ్చింది. అయితే ఆపడవల్లో ఏముందో చూడాలనే వుత్సాహం, కుతూహలం వెనక్కి తిరగనీయలేదు. వాటి దగ్గరగా నడచి ఓ పడవలోకి తొంగిచూసింది లోపల తొట్టెలాగుంది. అడ్డంగా రెండు స్తంభాల్లాంటి చెక్కలు! వల్లని రంగు పూసుంది. నెమ్మదిగా అంచు పట్టుకుని ఎక్కి, పడవలోకి దూకింది. చుట్టూ తిరిగి చూసింది. ఈ పడవల్లోనే పల్లెవాళ్లు చేపలు పడతారు కాబోలు! దూరంగా శిధిలావస్థలో వున్న ఓ పాక కనిపించింది. అక్కడెవరుంటారు? ఎవరూ వున్నట్లు కనిపించడంలేదు పడవలోనించి కిందికి దిగి ఆ పాకవేపు నడిచింది. ఓపక్కకి ఒరిగిపోయి వుందది. దానికి తలుపేమీ లేదు. లోపలికి తొంగి చూసింది తను. లోపల శుభ్రంగా. చదునుగా వుంది. ఏవస్తువూ కనిపించలేదక్కడ!

దూరంగా కనబడుతున్న మరో పడవ దగ్గరకి నడిచింది. అందులోకి తొంగి చూస్తూనే వులిక్కిపడింది. లోపల పడుకున్న కుర్రవాడ్ని చూసి భయపడి పోయింది.

తనని చూడగానే లేచి నించున్నాడతను తనంత ఎత్తే వున్నాడు. వంటిమీద చొక్కా లేదు. పొట్టి నిక్కరు ఒక్కటే వేసుకున్నాడు.

ముందుకు పొడుచుకొస్తున్న ఛాతీ, మూతిమీద మొలుస్తున్న వల్లని మీసకట్టు, మెడలో ఆంజనేయస్వామి తాడు, ఉంగరాల జుట్టు, ఆకర్షణీయమైన కళ్ళూ—

"ఎవరు నువ్వు?" అడిగాడతను ఆశ్చర్యం నిండిన కళ్ళతో.

తను భయపడిపోయింది గానీ, అంతలోనే తేరుకుంది. "మా స్కూల్ వాళ్లంతా సముద్రం చూట్టానికొచ్చాం. నేను గవ్వలేరుకుంటూ వచ్చాను."

"ఏ వూరు మీది?" అడిగాడతను.

"గుడివాడ"

"ఏం చదువుతున్నావ్?"

"ఫోర్తుఫారం"

తన చేతి సంచీలోని గవ్వల్నీ, శంఖాల్నీ చూసి నవ్వాడతను.

"ఎందుకా పిచ్చివన్నీ భద్రంగా తీసుకెళ్తున్నావ్?"

"చాలా బాగున్నాయ్ ఇవి."

"నాదగ్గర ఇంకా పెద్దవి వున్నాయ్! ఇంకా బాగుంటాయి కూడా!" అన్నాడతను.

"ఏవి?"

"ఇక్కడెందుకుంటాయ్? మా ఇంట్లో వున్నాయ్"

"మీ ఇల్లెక్కడ?"

"అదుగో అటు చాలా దూరం నడుస్తే, కనబడుతుంది." సరుగు తోటల్లోకి చూపిస్తూ అన్నాడతను.

తనకి ఆశ కలిగింది—అతని దగ్గరున్న గవ్వలు, శంఖువులు తనకిస్తే బాగుండునని కానీ అడగలేకపోయింది.

అప్పటికే ఆకాశం పూర్తిగా మేఘావృతమైపోయింది. తనసలు చూసుకోనేలేదు!

వెళ్ళిపోడానికి వెనక్కి తిరిగింది తను. సన్నగా వర్షం మొదలైంది.

"ఏయమ్మాయ్" వెనకనించి పిలిచాడు తను.

"ఏమిటి?" వెనక్కి తిరిగి చూసింది తను.

"అటు సముద్రంవేపు చూడు! పెద్దగా

సముద్రం

వర్షం వస్తోంది! నువ్వు తడిసిపోతావ్!" అన్నాడు సముద్రం వేపు చూస్తూ.

అటువేపు చూసింది తను!

సముద్రంలో దూరంగా పెద్ద గాలి, దుమారం లేచినట్లు కనబడుతోంది. ఇప్పుడు తనేమిటి చేయడం? వర్షంలో తడుస్తూనె పరుగెట్టాలా? ఆలోచిస్తూ అక్కడే నిలబడి పోయింది. మరు నిముషంలో పెద్ద పెద్ద చినుకులతో వర్షం రానే వచ్చేసింది.

"ఏయ్! ఇక్కడకు రా! లేకపోతే తడిసి పోతావ్!" గుడిసెవేపు పరుగెత్తుతూ అన్నాడతను. ఇంకో ఆలోచన లేకుండా తనూ అతని వెంబడి పరుగెత్తి పాడుబడ్డ గుడిసె లోకి జేరుకుంది.

వర్షం బాగా విజృంభించింది.

పాకకూడా ఒకపక్క కారడం మొదలు పెట్టింది. అంతవరకూ అందంగా, పరవశం కలిగించిన ప్రకృతి చీకట్లు క్రమ్మగానే భయంకరంగా కనిపించ సాగింది.

"నీ పేరేంటి?" అడిగాడు తను.

"రాణి."

"ఓహో!

'స్కూల్లో చదువుకుంటున్నావా?' అడిగింది తను కుతూహలం భరించలేక.

"ఊహూఁ! నాలుగో క్లాస్ చదివి మానేశాను."

"ఎందుకు?"

"మరి మా నాన్న చేపలు పట్టడానికి వెళ్తాడుగా! సహాయం చెయ్యొద్దూ?"

"చేపలెప్పుడు పడ్తారు?" ఉత్సాహంగా అడిగింది తను.

"నిన్న రాత్రి వెళ్ళారు! ఇవాళ సాయంత్రానికల్లా రావాలి మరి!"

"అమ్మో! రాత్రంతా సముద్రంలోనే వుంటారా?"

"ఒక్కోసారి రెండు మూడు రోజులు కూడా వుండిపోతారు."

తను ఆశ్చర్యపోయింది.

అతను తను కూడా తన తండ్రితో సముద్రంలోకి వెళ్ళడం - ఒకసారి తమ పడవ ఎలా తిరగబడి పోయిందీ - తాము ఎట్లా బ్రతికి బయట పడిందీ - అన్నీ కళ్ళకు కట్టినట్లు చెబుతుంటే తనను తను మర్చిపోయి వినసాగింది రాణి.

బయట వర్షం ఎప్పుడాగిపోయిందో తెలీలేదు.

"అరే! వర్షం ఆగిపోయింది!" అన్నాడతనే. ముందు బయటకి నడుస్తూ. తనూ గుడిశలోంచి బయటకి నడిచింది రాణి.

"నేను వెళ్తాను" అంది అతనితో.

"అలా మా ఇంటికి రారాదూ! నీకు శంఖువులూ-గవ్వలూ ఇస్తాను."

"త్వరగా వెళ్ళి వచ్చేయగలనా?"

"నీ కెందుకు? అరగంటలో వచ్చేస్తాం!"

"అలాగయితే, పద!" ఆశతో అతని వెనకే నడుస్తూ అంది.

సరుకు తోటల్లో అతని వెనకే-అతనంత వేగంగా నడవడం కష్టంగానే వుంది తనకు. సరుకు తోటలు దాటి, కూరగాయల తోటల్లోకి వచ్చారిద్దరూ.

"అదిగో! ఆ చెట్ల మధ్య పాకలేదూ? అదే మా ఇల్లు!" అన్నాడతను.

తనకు ఎంతో బావుందా ఇల్లు! పచ్చని తోటలు-మొక్కల మధ్య బొమ్మను చూస్తున్నట్లుంది.

ఇంటి చుట్టూ కూడా కాయగూరల పాదులు అల్లుకుపోయి వున్నాయ్.

ఇంట్లోకి వెళ్ళి మరుక్షణంలో తల బయటికి పెట్టి "రా! లోపలకు!" అంటూ తనను కూడా పిలిచాడు.

సంశయంతో లోపలకు నడిచింది తను.

ఓ గూట్లోంచి రెండు పెద్ద అందమైన గవ్వలు, నాలుగు పొడుగ్గా, రంగు రంగుల చుక్కల్తో గాజులా మెరిసిపోతున్న శంఖువులూ తీసి తనకిచ్చాడు.

"చాలా?" అన్నాడు ఆనందంగా.

"ఓ! చాలు!" అంది తను వాటన్నిటినీ సంచీలో వేసుకుంటూ!

"ఇంక వెళ్దామా?" అడిగింది ఆ పని పూర్తయాక.

"పద!"

ఇద్దరూ తోటల వెంబట నడవసాగారు.

చెట్లపై నుంచి వర్షపు నీరు చుక్కలు చుక్కలుగా మీద పడుతోంది. అక్కడవున్న గుంటల్లో నీళ్ళు నిండివున్నాయ్! రంగు రంగుల కప్పలు, కీటకాలు మొదటి సారిగా చూస్తోంది తను.

అతనితో వేగంగా నడవలేక తనకి ఆయాసంగా వుంది.

దూరంగా తమ క్లాస్ పిల్లలు చిన్నగా కనబడుతున్నారు బహుశా తను కనిపించలేదని వెతుకుతూ పడుతూంటారు.

"అరుగో - వాళ్ళతో నేగా నువ్వు వచ్చింది!?" ఆగి తన వంక చూస్తూ అన్నాడతను.

"అవును! ఇంక నేను వెళ్ళిపోగలనులే!" అంది తను.

అతను దగ్గరగా వచ్చాడు "నువ్వు ఇక్కడే మాతో ఉండిపోతే బాగుంటుంది" అన్నాడు దీనంగా.

తను ఉలిక్కిపడింది.

అదేమిటి? అతనితో ఎలా వుంటుంది? హఠాత్తుగా గుండెల్లోంచి ఏదో తెలీని బాధ దూసుకొచ్చింది. అతన్ని వదిలి వెళ్ళాలంటే



Learn ADMISSION OPEN

RADIO

AT HOME (ENGLISH, KANNADA & TAMIL MEDIUM)

Short term Course in Radio Engg. Duration 8 months
Transistor Course duration 3 months
American Method of Postal Tuition

Every one has to assemble a radio and IREE supplies Radio Kit, Transistor Kit, Text books, Tools, Printed notes etc., with clear instruction charts. For further details, prospectus, application forms write to Principal, IREE, Southend Road, Bangalore-4 with Re. 1/- M. O. or postal stamps.

Principal K. L. V. Iyer.



ఏంటోగా వుంది తనక్కూడా! కొద్ది గంటల పరిచయం అంతే!

అయినా అతన్ని వదిలి వెళ్ళాలనిపించడం లేదు తనకి. అతని కళ్ళలోని ఆకర్షణ—అతని అమాయకత్వం అంతగా ఆకర్షించాయ్ తనని!

"నిన్నోమాట అడగనా?" తిరిగి అడిగాడతను.

"ఏమిటి?"

"నీకు కోపం రాదుగా?"

"ఊహూఁ...ఏమిటో చెప్పు!"

'మనం ఒక్కసారి కావలించుకొందామా?'

బిత్తరపోయింది తను. ఇదేమిటి ఇలా మాట్లాడుతాడీ అబ్బాయ్!

"ఛీ! తప్పుకదూ?" భయంతో అంది తను. కాని అప్పటికే తన మనసు తిరగబడుతోంది. వంపులు తిరిగిన అతని శరీరాన్ని తనకు అదుముకోవాలనీ—ఇంకేమేమో చెయ్యాలనీ—

"సరే-పోనీలే, వెళ్ళిపో!" భయంతో వెనక్కి తగ్గాడతను.

తను కదల్లేక పోయింది.

ఒక్కసారి కౌగలించుకుంటే తప్పేముంది? తనకోసం పాపం ఇంత శ్రమ పడ్డాడు!

"ఇలారా!" పిలిచిందతన్ని.

అతను దగ్గర కొచ్చాడు.

అతని మెడచుట్టూ చేతులు వేసి కౌగలించుకుంది తను. ఇద్దరి ఎత్తూ ఒకటే కావడంతో ఇద్దరి పెదాలూ కలుసుకున్నాయ్. మొట్టమొదటి కౌగిలింత అది. అంతకు ముందు స్త్రీపురుషుల కౌగలింతలు, ముద్దులు సినిమాలోనే చూసింది తను. ఆ కౌగిట్లోని మాధుర్యమేమిటో అప్పుడే అర్థమైంది తనకి. అతని కంటే తనకే ఉద్రేకం ఎక్కువయిపోయింది.

"ఇంక చాల్లే!" అన్నాడతనే వదిలేస్తూ,

తను సిగ్గుపడి అతన్ని వదిలేసింది.

కొద్ది క్షణాలు ఒకరు వంక ఒకరు వేగంగా స్పందించే గుండెలతో చూసుకుంటూ నిలబడి పోయారు.

"ఇంక వెళ్తానేం!" అంది తనే సిగ్గుతో.

"మళ్ళీ ఎప్పుడొస్తావ్?"

"ఏమో! బహుశా వచ్చేఏడు కూడా ఇక్కడికే ఎక్స్‌కర్షన్‌కి వస్తాం."

కొబ్బరి బిస్కట్లు

కావలసిన వస్తువులు: మైదాపిండి 1 కప్పు, డాల్డా 1 కప్పు, పాలు 1 కప్పు, ఎండు కొబ్బరికోరు 1 కప్పు, పంచదార తగినంత, చిటికెడు సోడా.

తయారుచేయు విధానము : జల్లించిన మైదాలో పాలు, నెయ్యి, చక్కెర సోడా వేసి పూరీల పిండిలాగా తడుపుకోవాలి. (నీళ్లు ఉపయోగించాలి. లేకపోతే పంచదార కరుగదు) కొంచెము పిండిని తీసుకొని పూరీలాగా పెద్దగ చేసుకొని బిస్కట్లు ఆకారంగా ముక్కలు చేయాలి. ఇలా అంత పిండిని చేసేసుకుని బాణలిలో నూనె వేడిచేసి, చేసి పెట్టుకున్న ముక్కలను సన్నటి సెగపై దోరగా వేయించుకోవాలి.

— మానుపాటి జమునారాణి.

"ఎప్పుడయినా సరే-వస్తే మా ఇంటికి వస్తావా ?"

"తప్పకుండా వస్తా !"

"ఇదిగో ఈ దండ కావాలా ?" మెడలోని పూసలదండ తీసి అతనికిస్తూ అందామె.

అతను సంతోషంతో అందుకున్నాడది.

"నువ్వు మళ్లీ వచ్చాక చూపిస్తాను దీన్ని" అన్నాడు నవ్వుతూ.

అతని కళ్లు నిండుగా నీరు చేరుకోవడం తను గమనించింది. తన కంటి నీళ్లతో అతను మసకగా కనిపించేంతవరకూ చూసి తను అక్కణ్ణించే నడవసాగింది.

అంతే! పదిహేను సంవత్సరాలు గడిచి పోయినయ్.

ఆ అనుభూతి తన మనసులో భద్రంగా అలాగే వుండిపోయింది. ఆ మరుసటి సంవత్సరం హైదరాబాద్‌కి తాము ట్రాన్స్‌ఫర్‌లో వెళ్లిపోవడం — అక్కడే సెటిలయి పోవడం జరిగింది. ఎప్పటికైనా ఓసారి అక్కడకి రావాలనీ, అతన్ని చూడాలని తన కోరిక! ఆ కోరిక ఇన్నాళ్ళకి నెరవేరబోతుంది. అసలిక్కడికి రావడానికి తన ప్రోద్బలమే కారణం. తమ టూర్ ప్రోగ్రామ్‌లో ఈ ప్రదేశం లేనేలేదు.

తీరం వెంబడే నడవసాగింది రాణి. అప్పటికే అందరినీ వదిలి చాలా దూరం వచ్చేసింది,

ఎండ బాగానే వుంది కాని చల్లగాలికి వేడి సోకటంలేదు.

దూరంగా నల్లని బోట్లు కనిపించినయ్యామెకి. ఉత్సాహం ఇనుమడించిందామెకి. త్వరత్వరగా నడిచి ఆ బోట్లలోకి తొంగి చూసింది. ఎవ్వరూ లేరు!

అక్కడికి దగ్గరగానే సరుకు తోటల్నాను కొని కొత్తగా వేసిన పాక కనబడుతోంది. ఆ పాకలోనే తను, అతను వర్షం పడుతూంటే తల దాచుకున్నారు.

పాక వెనక నించే కాలి దోవ వుంది ఆ దోవ వెంబడే తాము అతనింటికి వెళ్ళారు.

త్వరత్వరగా నడవసాగింది రాణి

ఒకవేళ అతను కనిపిస్తే తనేం మాట్లాడుతుంది ? అతన్నెలా గుర్తుపడుతుంది ? అసలతను తన్ని గుర్తిస్తాడా ?

అవేమీ ఆలోచించదలచుకోలేదామె!

దూరంగా కాయగూరల తోటలు—ఆ ఇల్లు కనబడుతూనే వుంది! అవే చెట్ల మధ్య బొమ్మలాగానే వుందింకా! అయితే రంగులు రంగులు కనబడుతున్నాయింటికి. ఆ ఇంటి దగ్గరకి నడిచింది రాణి. ఆమెకి చెమటలు కారిపోతున్నాయ్! కర్చీఫ్ తీసి తుడుచుకుంటూ ఇంట్లోకి చూసింది.

గడప కెదురుగా ఏడెనిమిదేళ్ల పాప కూర్చుని ఆడుకుంటోంది పాప మెడలో తన పూసల దండ! పూసలన్నీ నల్లబడి పోతున్నాయ్!

తనని ఆశ్చర్యంగా చూసింది పాప! పాప మొఖంలో అతనే కనబడుతున్నాడు రాణికి.

"ఏమిటి ?" అడిగింది పాప.

"మీ నాన్నేడి ?" నవ్వుకుంటూ అడిగింది రాణి.

"ఎలి పోయాడు"

"ఎక్కడికి ?"

"సముద్రానికి"

"మీ అమ్మేదీ ?"

"అమ్మే-మరే-పాలానికెల్లింది"

ఆ పాపని ఎత్తుకొని ముద్దు పెట్టుకుంది రాణి.

తన చేతిలోని స్వీట్ల పొట్లాం పాపకిచ్చింది.

'మీనాన్నవస్తే రాణివచ్చి వెళ్లిందనిచెప్పు.'

'రాని నేను'అంది పాప బుంగమూతి పెట్టి.

రాణి చలించిపోయింది. "నీ పేరు రాణా?"

"అవును! మా నాన్న రానీ అని పిలుస్తాడు. 'మా అమ్మ కూడా అంతే!"

మరోసారి పాపని ముద్దాడి అక్కణ్ణించి బయల్దేరింది రాణి.

పాప పాకెట్‌లోంచి లడ్డూ తీసి తింటూ రాణి వంక చూస్తోంది! చేయి వూపింది రాణి నవ్వుతూ.

ఆమెకి ఎంతో సంతోషంగా వుంది. అతన్ని చూడకపోయినా ఫరవాలేదు. కాని అతనికి తను గుర్తుంది! అతని మనసులో తనుంది! అంతే! అంతే తనకావలసింది. సముద్ర తీరం వెంబడే పరుగెత్తసాగింది రాణి. సముద్రపు అలలు పువ్వెత్తున ఎగిసి పడుతూ - ఒడ్డుని తాకుతూ — వెనక్కి వెళ్ళిపోతున్నాయ్!

మాస్కోలో శరత్ వర్ధంతి

మాస్కోలోని స్నేహ భవనంలో జరిగిన శరచ్చంద్ర వర్ధంతి సభలో సోవియటు ఇండోలజిస్టు పా యి. చెలిషేవ్ ప్రసంగిస్తూ శరచ్చంద్రుని సృజనాత్మక కృషిని గోర్కీ రచనలతో పోల్చేరు సాధారణ ప్రజల జీవితాలను, వారి సంతోషాలు, దుఃఖాలను, ఆశలు, ఆశయాలను చిత్రించడమే గాక శరచ్చంద్రుడు సామాజిక న్యాయాన్ని సమర్థించాడు భారత దేశ జాగృతికి, స్వాతంత్ర్య పోరాటానికి గొప్ప సేవ చేశారన్నారు అని ఆయన అన్నారు.

భారత రాయబారి ఐ. కె. గుజ్రాల్ ప్రసంగిస్తూ. శరచ్చంద్రుని స్మృతి మధ్య భారత దేశం మీద ప్రపంచంమీద శాశ్వతంగా వుండగలదన్నారు. ప్రపంచమంతటా పీడిత ప్రజా సమరుజ్జీవన దోహదాన్ని ఆయన రచనలు ప్రతిబింబించడం దానికి కారణమన్నారు.

ఇటీవల సోవియటులో మూడు సంపుటాల శరచ్చంద్ర రచనా సంకలనలు 1, 50,000 ప్రతులు ప్రచురించబడ్డాయని ఆమె చెప్పారు ఆయన కథలెన్నో అనువదించబడ్డాయన్నారు. 'గృహదాహ' లిథుయేనియన్ భాషలోకి అనువదించబడిందన్నారు చాల శరచ్చంద్ర రచనలు యుక్రేన్ భాషలోకి అనువదించే పని సాగుతున్నదన్నారు. [సో. స]